వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 2 ఫిబ్రవరి, 2024



## ప్రభుత్వ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను అవిస్కరించిన రాష్ట్ర ప్రభుత్వసలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి బ్యూరో పిబ్రవరి1( వాయిస్ టుడే): ప్రభుత్వ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ను రాష్ట్ర ప్రభుత్వసలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ ఆవిష్కరించఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి టిజియల్ఏ , జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ , జిల్లా ఉపాధ్యక్షుడు జయంత్ ,జిల్లా ట్రెజరర్ మల్లేశం,కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన సైదాకు ఘన సన్మానం



గజ్వేల్, ఫిబ్రవరి 1( వాయిస్ టుడే) గజ్వేల్ పట్టణంలో నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన సైదా కి గజ్వేల్ పట్టణ ఆర్యవైశ్య సోదరులు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కిరాణావర్త సంఘం అధ్యక్షులు సిద్ధి బిక్షపతి కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యదర్శి అత్తిలి లక్ష్మయ్య ఐ వి ఎఫ్ రాష్ట్ర పిఆర్ఓ అంతనూరి శివకుమార్ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు భద్రయ్య గోశాల నిర్వాహకులు చాయ్ పత్తా శ్రీనివాస్ మురళీకృష్ణ కమిటీ పెద్దలు మెట్ రాములు పాల్గొనడం జరిగింది.

## ప్రజాభవన్ ఎదుట ఆటోకు నిప్పు!

### గిరాకీ లేదని ఆటోడ్రైవర్ మనస్తాపం



పంజాగుట్ట, ఫిబ్రవరి1: మహాలక్ష్మి పథకం అమలుతో ఆటో కిరాయిలు దొరకట్లేదని మనస్తాపం చెందిన ఓ ఆటో డ్రైవర్ గురువారం ప్రజాభవన్ ముందే తన వాహనంపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో అక్కడ ఒక్కసారిగా హైటెన్షన్ నెలకొంది. అప్రమత్తమైన పోలీసులు ఆ ఆటోడ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని మంటలను ఆర్పేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన దేవ్ల (45)మియాపూర్‌లో నివాసముంటూ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో కొంతకాలంగా ఆటోకు గిరాకీ లేకుండా పోయింది. దీంతో చేసిన అప్పులు తీర్చలేక.. కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలోనే తన ఆటో తోలుకుంటూ బేగంపేట ప్రజాభవన్ వద్దకు వచ్చాడు. ఆటో దిగి వాహనంపై పెట్రోల్ చల్లి నిప్పంటించాడు. పోలీసు సిబ్బంది అప్రమత్తమై అతడిని అదుపులోకి తీసుకోని మంటలను ఆర్పేశారు. దేవ్లను పంజాగుట్ట పీఎసకు తరలించారు. మద్యం మత్తులోనే ఈ పనికి ఒడిగట్టినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# అబద్దాల హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్

**కేసీఅర్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి**

**గ్రామాల ఆర్థిక పరిపుష్టికి కృషిచేసిన బిఆర్ఎస్**

**ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి**



సిద్దిపేట/గజ్వేల్ ఫిబ్రవరి 1 (వాయిస్ టుడే బ్యూరో ప్రతినిధి) అబద్దాల హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కగా , గత సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడిందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఐఓసీ కార్యాలయంలోనీ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి అమరావతి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గజ్వేల్ మండలంలోని సర్పంచులు ఉపసర్పంచుల పదవి కాలం ముగింపు సందర్భంగా సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు . గ్రామాల ఆర్థిక పరిపుష్టికి కృషిచేసిన కేసిఆర్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని స్పష్టం చేశారు . ముఖ్యంగా అభివృద్ధికి చిరునామగా నిలిచిన గ్రామాలలో పంచాయతీ భవన నిర్మాణాలు , సిసి రోడ్లు , మురికి కాలువల నిర్మాణం , పల్లె ప్రకృతి వనాలు , డంపింగ్ యార్డులు , పాఠశాలల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు కండ్లకు కనిపిస్తున్నట్లు తెలిపారు . అంతేకాకుండా సర్పంచులు సొంత నిధులతో గ్రామాలను అభివృద్ధి చేయగా , ఎప్పుడు ఎన్నికలు జరిగినా వారిని తిరిగి గెలిపించుకుంటామని అన్నారు . గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యపడిందని , అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూసిన ఆయన నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు చెప్పారు . విద్యా , వైద్యం , రవాణా , పారిశ్రామిక తదితర రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిన కెసిఆర్ రైల్వే లైన్50 ఏర్పాటు చేయడంతో పాటు యూనివర్సిటీలు , సకల వసతులతో కూడిన సమీకృత మార్కెట్ యార్డు , ప్రభుత్వ భవన సముదాయం , ఎడ్యుకేషన్ హబ్ , మహతి ఆడిటోరియం తదితర ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు . ఎన్నికల సందర్భంగా వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 50 రోజులు దాటుతున్నా ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు . సీఎం కేసీఆర్ లక్ష్యంగా విమర్శలు చేస్తూ అవినీతి జరిగిందంటూ పబ్బం గడుపుతున్నట్లు ఎద్దేవా చేశారు . ముఖ్యంగా సాగునీరు , తాగునీటికి ప్రాధాన్యత ఇచ్చిన కేసీఆర్ గజ్వేల్ ఒడిలో మల్లన్న సాగర్ , కొండ పోచమ్మ ప్రాజెక్టులు నిర్మించి శాశ్వతంగా సమస్యలను పరిష్కరించిన ఘనత దక్కించుకున్నట్లు వివరించారు . అలాగే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో చేసిన అభివృద్ధిని చూపించి ప్రజలను ఓట్లు అభ్యర్థించాలని కోరగా , రాష్ట్ర ప్రజలు కేసీఆర్ కు అండగా నిలుస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ,ఎంపీపీ అమరావతి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్ ఎంపీటీసీల పురం మండల అధ్యక్షుడు ఆంజనేయులు, ఎంపిటిసి అశోక్, మండలంలోని సర్పంచులు ఉప సర్పంచులు నాయకులు తదితరులున్నారు.

## నేడు తెలంగాణ పునర్నిర్మాణ సభ



ఆదిలాబాద్: నేడు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో తెలంగాణ పునర్నిర్మాణ సభ జరగనుంది. ఈ సభలో లోక్‌సభ ఎన్నికల శంఖారావాన్ని సీఎం రేవంత్ రెడ్డి పూరించనున్నారు. అలాగే కేస్లాపూర్ నాగోబా ఆలయంలో అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించనున్నారు. ఇంద్రవెల్లి అమరవీరులకు నివాళు లు అర్పించి, స్మృతి వనానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్నారు. మొత్తంగా నేడు రూ.160కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. సీఎం హోదాలో రేవంత్ రెడ్డి తొలి బహిరంగ సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సభకు లక్ష మంది వస్తారని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు.

## కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు



గద్వాల న్యూటౌన్/ అలంపూర్ చౌరస్తా, ఫిబ్రవరి 1 : బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ స్పీకర్ చాంబర్‌లో గురువారం కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆయనను కలిశారు. పుష్పగుచ్ఛం అందించి హార్ధిక శు భాకాంక్షలు తెలిపారు.



## అందుకే ఇంద్రవెల్లిలోనే రేవంత్ మొదటి సభ..



మంచిర్యాల, ఫిబ్రవరి 1: ఇంద్రవెల్లి దళిత గిరిజన దండోరా సభ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు నాంది పలికిందని.. అందుకే సీఎం హోదాలో రేవంత్ రెడ్డి మొదటి సభ కూడా మళ్ళీ అక్కడే నిర్వహిస్తున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. గురువారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇంద్రవెల్లి అమర వీరుల స్మృతి వననానికి సీఎం భూమి పూజ చేస్తారని తెలిపారు. అమరవీరుల కుటుంబాలను అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ఇక్కడి అభివృద్ధిపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. లక్ష మందితో ఇంద్రవెల్లి సభ జరుగుతుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

**అదే సెంటిమెంట్‌తో ఇక్కడ కూడా...**

కాగా.. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజల్లోకి వెళ్లేందుకు కాంగ్రెస్ పలు కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగా ఫిబ్రవరి 2న ఇంద్రవెల్లిలో కాంగ్రెస్ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. ఇంద్రవెల్లి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అప్పట్లో రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ అయ్యాక 2021 ఆగస్టు 9న ఇంద్రవెల్లిలో దళిత గిరిజన దండోరా సభను నిర్వహించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే సెంటిమెంట్‌తో లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ఇంద్రవెల్లి నుంచే ప్రారంభించాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. ఇంద్రవెల్లి బహిరంగ సభను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ పిలుపునిచ్చారు. మరోవైపు ఇంద్రవెల్లి బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.



## సర్పంచ్‌లు, ఉపసర్పంచ్ లకు ఆత్మీయ సత్కారం

అశ్వాపురం ,ఫిబ్రవరి 1:(వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పదవి విరమణ చేసిన సర్పంచులు, ఉపసర్పంచులకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ గోపిరెడ్డి , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతివనాలు, వైకుంఠ ధామాలు నెలకొల్పడంలో దేశానికి ఆదర్శంగా నిలపడంలో సర్పంచ్ ల పాత్ర ఎనలేనిదని అన్నారు. ప్రజలు ఏ సమస్య తీసుకువచ్చిన విసుగు పడకుండా అన్ని వర్గాల ప్రజలకు వారి అవసరాలను గుర్తించి గ్రామంలో వీధిలైట్లు, మంచినీళ్లు, అత్యధికంగా గ్రవెల్ రోడ్లు సీసీ రోడ్లు, డ్రైనేజీలు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. గ్రామ పంచాయతీకి అధిక మొత్తంలో నిధులు తీసుకువచ్చి గ్రామానికి రైతు వేదిక, స్మశాన వాటిక, పార్క్ లు ఏర్పాటు చేయటం లో సర్పంచుల పాత్ర కీలకమని, వారు మరెన్నో అత్యున్నతమైన పదవులు అలంకరించాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, మండల మహిళ అధ్యక్షురాలు తోకల లత, సీనియర్ నాయకులు ఈదర సత్యనారాయణ, కందుల కృష్ణార్జునరావు, వెన్న అశోక్ కుమార్, సూదిరెడ్డి గోపిరెడ్డి, సత్యనారాయణ, వెంకటరామయ్య, పాపారావు, ఎండి జిలాని,శివాజీ, పున్నరవు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీలను గౌరవిస్తేనే దేశం బాగుపడుతుంది



జిల్లా ప్రతినిధి / ఫిబ్రవరి 1: ప్రజా స్వామ్య విప్లవంతోనే స్త్రీలకు సంపూర్ణ స్వేచ్ఛ లభిస్తుందని బాసిన సమాజంలోకి స్త్రీలను నెట్టివేసే కుట్రలకు వ్యతిరేకంగా శ్రామిక మహిళ లోకం సంఘటతంగా ఉద్యమించాలని సిపిఐ (ఎంఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు ఇచ్చారు. అఖిలభారత విప్లవ మహిళా సంఘం సంపంగి పద్మ అధ్యక్షతన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో నిర్వహించిన సమావేశంలో మేడ్చల్లోని మూడు విప్లవ మహిళా సంఘాలు గురువారం ఏకమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లేపల్లి ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్ శక్తులు మతం ముసుగులో చేస్తున్న భయంకరమైన కుట్రలను తిప్పికొట్టేందుకు మూడు విప్లవ సంఘాలు ఏకమయ్యా అని ఇవి అభినందనీయమని అన్నారు. మహిళలపై వివక్షత, అణిచివేత, లైంగిక దోపిడీకి, వ్యతిరేకంగా మహిళలను సంఘటిత పరిచి ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. స్త్రీలను గౌరవిస్తేనే భేశం బాగుపడుతుందనిస్త్రీ శక్తితో ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. మనువాద బ్రాహ్మనీయ చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు. మూడు విప్లవ సంఘాలు కలిసి ఇండియన్ ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఉమెన్స్ గా కొనసాగుతుందని విలీన ప్రకటన చేశారు. పిఓడబ్ల్యూ (పుణ్యవతి) బి. పావని, అఖిలభారత విప్లవ మహిళా సంఘం సంపంగి పద్మ మూడు సంఘాలు కలిసి ఐక్యమయ్యాయి. ఈ కార్యక్రమంలో షేక్షావలి, చిట్టిబాబు, రషీద్ సుధాకర్, పిఓడబ్ల్యూ, మహిలా సంఘాల నాయకులు పాల్గొన్నారు.